క్లుప్తంగా

దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ



ట్రైసైకిల్ అందిస్తున్న మల్లు నందిని

ముదిగొండ: ముదిగొండలోని దివ్యాంగులకు 20 ట్రైసైకిళ్లను డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని శనివారం రాత్రి పంపిణీ చేశారు. మండలంలోని సువర్ణాపురం, ముదిగొండ, వల్లాపురం, చిరుమర్రి, కమలాపురం గ్రామాల్లోని గణేష్ మండపాల వద్ద ఆమె పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ నాగేశ్వరరావు, దేవేంద్రం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం..

వైరారూరల్: మండలంలోని గన్నవరం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు, వితంతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 8 నెలల నుంచి అన్నదానం చేస్తున్నామని.. దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ఆదూరి మణి, చిల్లుముంత వెంకటేశ్వరరావు, కువ్వారపు విజయరావు, ఆదూరి ఆనందం, మోదుగు అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులతో మైనార్టీ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు

కొణిజర్ల: మండలంలోని అమ్మపాలెం తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల బోనకల్‌లో జరిగిన బాల్‌బాడ్మింటన్ పోటీల్లో ఎస్‌డీ యాసర్, ఎస్‌కే ఆద్నాన్, ఎస్‌కే మునీరుద్దీన్, ఎస్‌కే ఫిరోజ్, ఎస్‌కే యాకూబ్ ఎంపిక కాగ.. ఈ నెల 13న ఖమ్మంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్‌లో ఎస్‌కే అక్షర్, డిస్కస్ త్రోలో వీరేందర్, జావలిన్ త్రో, షాట్‌పుట్‌లో ఎస్‌కే ముబీన్ ఎంపికై య్యారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్ జితేష్ సాహిల్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ కొండలరావు, పాఠశాల కోఆర్డినేటర్ సీహెచ్ శ్రీవిద్య, వార్డెన్ ఎండీ యాకూబ్ పాషా, పీడీ రవికుమార్, పీఈటీ హరీష్, పాల్గొన్నారు.

19నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు



మాట్లాడుతున్న ఎంఈఓ ప్రభాకర్

మధిర: మధిర పట్టణంలోని టీవీఎం పాఠశాల ఆవరణలో ఈ నెల 19,20 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ వై.ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం టీవీఎం పాఠశాలలో నిర్వహించిన సన్నాహక సమావేశం ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను చాటేవిధంగా ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని కోరారు. క్రీడా పోటీలకు కన్వీనర్‌గా టీవీఎం పాఠశాల హెచ్‌ఎం, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దెందుకూరు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చిన్ని వ్యవహరిస్తారు. ఈ సమావేశంలో పాఠశాలల హెచ్‌ఎంలు, ఫిజికల్ డైరెక్టర్లు చెరుపల్లి శ్రీహరి, భీమరాజు, చైతన్య, శ్రీనివాస్ రెడ్డి, అపర్ణ, వేణుగోపాల్, సునీల్ కుమార్, ప్రభాకర్, సైదులు, శివ, నీలిమ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్ పాస్‌లు పంపిణీ



ఇనగాలిలో బస్‌పాస్‌లు అందిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం మధిర ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ శంకర్‌రావు ఆదేశాల మేరకు పలువురు దివ్యాంగులకు 50శాతం రాయితీతో కూడిన బస్ పాస్‌లను ఇంచార్జులు షేక్.నాగుల్‌మీరా, బాణాల చిన్నబాబు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, దివ్యాంగుల మండల కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



జమలాపురం చెరువుకు నిర్మించిన కరకట్ట

కరకట్టే కాపాడింది

- ముందు చూపుతో జమలాపురం కరకట్ట నిర్మాణం
- మూడు గ్రామాలకు, వేలాది ఎకరాలకు తప్పిన ముప్పు
- భట్టికి కృతజ్ఞతలు చెబుతున్న ప్రజలు



అలుగు వాగుకు పడిన గండి

ఎర్రుపాలెం: భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేపట్టినప్పుడే ఆ నాయకుడు చరిత్రలో నిలిచిపోతాడు. ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు ఉంటారు.. పోతారు. కానీ పదవీకాలంలో ఉన్నప్పుడు చేసిన పనులు మాత్రం చిరకాలం ఉంటాయి. ఈ అభివృద్ధి పనులతో ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోతుంది.

చరిత్రను తిరగరాసిన వాన..

రాష్ట్ర చరిత్రలోనే 1964 తర్వాత మధిర నియోజకవర్గంలో ఇటీవల భారీ వర్షాలు కురిశాయి. ఆ వర్షాలకు నియోజకవర్గం మొత్తం అష్టదిగ్బంధమైంది. ఏ రహదారి వైపు చూసినా వరద నీరే. దీంతో మధిరకు రవాణా సౌకర్యంతో పాటు రాకపోకలు నిలిచిపోయాయి. అంతేకాకుండా ప్రజల ఇళ్లు, పంటపొలాలు మొత్తం నీట మునిగాయి.

95 ఎకరాల విస్తీర్ణంలో పెద్ద చెరువు..

ఎర్రుపాలెం మండలం జమలాపురం పెద్ద చెరువు 95 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. భారీ వర్షం కురిస్తే ఈ చెరువుకు ఎగువన ఉన్న అడవులు, గుట్టలు, ఆంధ్ర ప్రాంతం పొలాల నుంచి భారీగా వరద చేరుతుంది. ఈ చెరువు పరిధిలోని జమలాపురం, తెల్లపాలెం, పెద్ద గోపవరం రైతులకు చెందిన 12 వందల ఎకరాలకు ప్రత్యక్షంగా 2వేల ఎకరాలకు పరోక్షంగా సాగునీరు అందేది. గతంలో వర్షాలు కురిసిన ప్రతిసారి ఆ చెరువుకు గండ్లు పడేవి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ తాత్కాలికంగా మరమ్మతులు చేసుకునేవారు.

భట్టి కృషితోనే నిర్మాణం..

2009 ఎన్నికల్లో తొలిసారిగా మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది చీఫ్‌విప్‌గా నియామకం అయ్యారు. తర్వాత జమలాపురం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన మల్లు భట్టి విక్రమార్కకు జమలాపురం, తెల్లపాలెం, పెద్ద గోపవరం, ఎర్రుపాలెం, రేమిడిచర్ల రైతులు జమలాపురం చెరువు పరిస్థితి గురించి వివరించగా.. ఆయన చెరువు కట్టను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారంగా జమలాపురం చెరువుకి కరకట్ట నిర్మించారు. దీంతో కరకట్ట భారీ వర్షాలను తట్టుకొని మూడు గ్రామాలను కాపాడడంతో ఆయా గ్రామాల ప్రజలు భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే.. ఈ చెరువు పలుగు నుంచి బంజరకు వెళ్లే వాగుకు ఇరువైపులా కొంతదూరం కరకట్ట నిర్మించాల్సి ఉంది. అలుగు వాగుకు ఏర్పడిన గండితో వందలాది ఎకరాలు నీట మునిగాయి. వరద ఉధృతికి పలువురు రైతులకు చెందిన పొలాల్లోని మట్టి కొట్టుకుపోయింది.

మేలు జరిగింది..



నేనొక కౌలు రైతుని. ఈ చెరువు కిందే పొలాన్ని కౌలుకు తీసుకుని మరీ వరిపంట వేశాను. ఆనాడు భట్టి ముందుచూపుతో నిర్మించిన కరకట్టతో ఈనాడు పంట నష్టపోకుండా నాకు మేలు జరిగింది.

– గద్దల జమలయ్య, కౌలు రైతు, జమలాపురం

ముప్పు తప్పింది..



జమలాపురం చెరువుకు కరకట్ట నిర్మించడం వల్ల రైతులకు మేలు జరగడంతో పాటు ప్రజలకు ముప్పు తప్పింది. అంతేకాకుండా ఆస్తి నష్టం, ప్రాణం నష్టం కూడా జరగలేదు. ఇంకా కొంత దూరం కరకట్ట నిర్మించాల్సి ఉంది.

– ఐలూరి రంగారెడ్డి, గ్రామస్తుడు, జమలాపురం

అభివృద్ధికి మారుపేరు..



మధిర నియోజకవర్గంలో మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధికి మారుపేరుగా నిలిచారు. గతంలో డిప్యూటీ స్పీకర్‌గా పని చేసినప్పుడు ఎర్రుపాలెం మండలంలోని రహదారులను బీటీరోడ్లుగా మర్చారు. జమలాపురం కరకట్టను నిర్మించారు.

– వేమిరెడ్డి అంకిరెడ్డి, మాజీ సర్పంచ్(రైతు), జమలాపురం

గణనాథులకు మంత్రి, ఎమ్మెల్యే పూజలు



సత్తుపల్లిటౌన్ : పూజల అనంతరం మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయిని సన్మానిస్తున్న నిర్వాహకులు

సత్తుపల్లిటౌన్/తల్లాడ/కల్లూరురూరల్: సత్తుపల్లిలోని పలు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథుల వద్ద రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి శనివారం రాత్రి పూజలు చేశారు. స్థానిక సింగరేణి క్వార్టర్స్, జూపల్లిరోడ్, కోదండ రామాలయం వాసవీగణపతి, తోట గణేష్ మహాగణపతి, ప్రసన్నగణపతిని వారు దర్శించుకున్నారు. అలాగే, జూపల్లి కంటి ఆస్పత్రి రోడ్డులోని ఎల్‌వీఆర్ ఆస్పత్రిని సందర్శించి నిర్వాహకులు వనమా వాసు, డాక్టర్ లక్ష్మణ్‌సాయిని అభినందించారు. తొలుత ఖమ్మం వరద బాధితుల కోసం యువసేవా సమితి సేకరించిన పది క్వింటాళ్ల బియ్యం, నిత్యావసర సామగ్రి వాహనాన్ని ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించారు. గౌరిగూడెం కాంగ్రెస్ నాయకులు రూ.32వేల నగదును ఎమ్మెల్యేకు అందించారు. ఇక తల్లాడ మండలంలోని కొత్త మిట్టపల్లి, నూతనకల్, కుర్నవల్లి, కేశ్వాపురం, గొల్లగూడెం, కల్లూరులోని వీరబ్రహ్మేంద్రస్వామి కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుల వద్ద కూడా ఎమ్మెల్యే పూజలు చేసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తోట సుజలరాణి, ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్‌బాబు, భాగం నీరజ, నాయకులు ఎం.డీ.కమల్‌పాషా, మౌలాలి, చల్లారి వెంకటేశ్వరరావు, వందనపు సత్యనారాయణ, గాదె చెన్నారావు, కూసంపూడి శ్రీనివాసరావు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గాదిరెడ్డి రాంబాబురెడ్డి, కృష్ణారెడ్డి, మురళీరెడ్డి, గుండు ఉమ, దోసపాటి ప్రసాద్, ప్రభాకర్, వనమారెడ్డి నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, దేవగిరి అక్కిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, బండి చెన్నారెడ్డి, సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారుడిని అభినందించిన మంత్రి..

ముదిగొండ: మండలపరిధిలోని న్యూలక్ష్మీపురం మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య కుమారుడు సాయికృష్ణ ఇటీవల నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ కబడ్డీ పోటీల్లో వెండిపతకం సాధించడంతో.. శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలో క్యాంపు కార్యాలయంలో బాలుడిని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు కన్నయ్య, ఖాసీం, రాజు, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

గణేష్ శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి



కొణిజర్లలో గణేష్ మండపం వద్ద మాట్లాడుతున్న ఎస్సై సూరజ్

కొణిజర్ల: ఈ నెల 16న మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించే గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసే శోభాయాత్రలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని స్థానిక ఎస్సై గుగులోత్ సూరజ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ శోభాయాత్రలో డీజే బాక్స్‌లు ఉపయోగించవద్దన్నారు. ఇతర మతాలను కించ పరిచే విధంగా పాటలు పెట్టవద్దన్నారు. అశ్లీల నృత్యాలు చేసే వారిపై చర్యలుంటాయన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం



అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, మిట్టపల్లి నాగి, దార్నా రాజశేఖర్, మిట్టపల్లి సత్యంబాబు, జాలాది రామకృష్ణ, రేచర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

పెద్దగోపవరం, ఎర్రుపాలెం గ్రామాల్లో..

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం, ఎర్రుపాలెం గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. మండలకేంద్రంలోని రింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద స్వామి లడ్డుకు కమిటీ సభ్యులు నిర్వహించిన వేలంలో గ్రామానికి చెందిన పసుపులేటి నాగేంద్ర కుమార్ రూ.45వేలకు లడ్డు దక్కించుకున్నారు.

కారేపల్లి మండలంలో..

కారేపల్లి: మండలంలోని కారేపల్లి బస్టాండ్ సెంటర్, యాదవ్ నగర్, పాత శివాలయం, బీసీ కాలనీలో కొలువుతీరిన గణనాథుల మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారాం ప్రారంభించారు. అంతకుముందు వినాయక విగ్రహాల ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బెటాలియన్‌లో..

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో గణేష్‌నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని కమాండెంట్ పీజేపీసీ చటర్జీ దంపతులు ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీకోదండ రామాలయ ప్రాంగణంలో..



హనుమాన్‌నగర్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీకోదండ రామాలయం ప్రాంగణంలో గల వాసవీగణపతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏసీపీ రఘు, సీఐ కిరణ్ ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యగారిపేట, కల్పతరురోడ్, బైపాస్‌రోడ్, సింగరేణి క్వార్టర్స్‌లలో అన్నదానాలు నిర్వహించగా.. ఆలయ కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

గోకినేపల్లిలో..

ముదిగొండ: మండలంలోని వల్లభి, కమలాపురం, అయ్యగారిపల్లి, ముదిగొండ, తదితర గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ మండపాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటు, అన్నదానాలు నిర్వహించారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే, నాయకులు



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సూరంపల్లి రామారావు

వైరా/కొణిజర్ల: టీపీసీసీ అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్‌ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావులు శనివారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందించి.. వైరా నియోజకవర్గ సమస్యలు వివరించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి రాములు, మల్లుపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు ఉన్నారు.

రుక్మిణికి భారతసేవా రత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న రుక్మిణి

కల్లూరురూరల్: కల్లూరుకు చెందిన ఎనుముల రుక్మిణికి బెంగళూరులోని సోమాల రాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం భారత సేవారత్న అవార్డు ఇచ్చి సత్కరించారు. ప్రస్తుతం ఎనుముల రుక్మిణి యాదవ్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాసు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం శివనాగేశ్వరరావు, కర్నాటక హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చింతకాని: మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకట్రావమ్మ, మొగపోతుల రాయప్ప, కాశిమాల తిరుపయ్యలకు వైద్య ఖర్చుల నిమిత్తం భట్టి సిఫార్సుతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బందెల నాగార్జున్ శనివారం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పుల్లారావు, హరీష్, కిషన్‌రావు, రమేష్, కిషోర్, కృష్ణ, నర్సయ్య పాల్గొన్నారు.

సాయిస్ఫూర్తిలో సెమినార్

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్టూడెంట్స్ చాప్టర్(ఐఎస్‌టీఈ) సొసైటీ రిజిస్ట్రేషన్ నూతనంగా నమోదు చేయబడిందని కళాశాల కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో జరిగిన సెమినార్‌లో ప్రొఫెసర్ డాక్టర్ ఎస్‌వీఎస్ రామకృష్ణంరాజు మాట్లాడుతూ.. జాతీయ, వృత్తి పరమైన, లాభాపేక్షలేనిదే ఈ సొసైటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సెమినార్‌లో ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి, అన్ని విభాగాల ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల విభాగాధిపతులు, బొల్లా రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగం ఒకటి.. పరీక్ష మరొకటి..

- ల్యాబ్ రిపోర్టుల్లో మాయాజాలం..
- కమీషన్ల కోసం అవసరం లేకున్నా పరీక్షలు

సత్తుపల్లి: రోగనిర్ధారణకు అవసరమైన రక్తపరీక్షా కేంద్రాల్లో ప్రజల నుంచి భారీగా ఫీజులు దండుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు పరీక్షలు వదిలేసి మిగతావన్నీ నిర్వహిస్తూ రిపోర్టులతో మాయాజాలం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రతీ పరీక్షకు సంబంధిత వైద్యుడికి పర్సంటేజీ ఇవ్వాల్సి రావడంతో రోగ నిర్ధారణ పరీక్షలు కూడా సరిగా చేయకుండానే రిపోర్టులు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకే పరీక్ష రెండు ల్యాబ్‌లలో చేయిస్తే నివేదికలు వేర్వేరుగా వస్తుండడం ఈ ప్రచారానికి బలం చేకూరుస్తోంది. ఇక వైద్యులు సిఫారసు చేసిన ల్యాబ్‌కు కాకుండా ఇతర ల్యాబ్‌కు వెళ్లి నివేదిక తీసుకొస్తే దాన్ని తిరస్కరిస్తున్న ఘటనలు సత్తుపల్లిలో నిత్యం చోటు చేసుకుంటున్నాయి. మరి కొందరు వైద్యులు పరీక్షలు చేయించుకోకపోతే వైద్యమే నిరాకరిస్తున్నారని విమర్శలు వున్నాయి.

అర్హులైన టెక్నీషియన్లు లేకుండానే....

కొన్ని కేంద్రాల్లో అర్హులైన టెక్నీషియన్లు లేకుండానే పరీక్షలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. థైరాయిడ్, ఇతర పరీక్షలను అర్హత లేని వారితో చేయిస్తుండడంతో నివేదికలు సరిగ్గా రావడం లేదని తెలుస్తోంది. ఇకపోతే కొందరు వైద్యులు తమ ఆస్పత్రుల్లో ల్యాబ్‌లు నిర్వహిస్తూ అందులోనే పరీక్షలు చేయించుకోవాలనే నిబంధన పెడుతున్నట్లు సమాచారం. అవసరం ఉన్నా, లేకున్నా పరీక్షలు నిర్వహిస్తూ రోగుల జేబులకు చిల్లుపెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. డెంగీ పరీక్షలు స్థానికంగా నిర్వహించవద్దని వైద్య, ఆరోగ్య శాఖాధికారులు ఆదేశించినా పట్టించుకోకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు సమాచారం. ప్లేట్‌లెట్లు తగ్గాయని, అత్యవసర చికిత్సకు రూ.వేలల్లో ఖర్చవుతుందని బాధితుల బంధువులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

స్కానింగ్ సెంటర్లపై ఫిర్యాదులు

సత్తుపల్లిలోని ఓ స్కానింగ్ సెంటర్‌పై పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆల్ఫా స్కానింగ్ సెంటర్‌కు ఇటీవల వెళ్లిన గర్భిణి ఎన్.ప్రవల్లికకు ఒక స్కానింగ్‌కు బదులు మరొక స్కానింగ్ చేసి అధిక ఫీజు వసూలు చేశారని పోలీసులకు ఫిర్యాదుచేసినా చర్యలు తీసుకోకపోవడంపై బాధితుల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. అంతేకాక స్కానింగ్ సెంటర్‌లలో మహిళలకు మహిళా సిబ్బందితో స్కానింగ్ చేయాల్సి ఉండగా ఆ నిబంధన కూడా పాటించడం లేదని తెలుస్తోంది. ఇకపోతే తలనొప్పి వచ్చినా, చిన్న దెబ్బతగిలినా స్కానింగ్ చేయించుకు రావాలని చెప్పడం పరిపాటిగా మారింది. తప్పుడు అంతేకాక తప్పుడు నివేదికలతో మరింత కమీషన్లు దండుకునేందుకు హైదరాబాద్, విజయవాడకు రిఫర్ చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

వరద బాధితులకు అండగా..



కారేపల్లి: బియ్యాన్ని అందిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ రమాదేవి

- కారేపల్లి: ఖమ్మం మున్నేరు వరద బాధితులకు కారేపల్లి హిమబిందు గ్రామ సమాఖ్య సభ్యులు 5క్వింటాళ్ల బియ్యంను వితరణ చేయగా.. శనివారం వాటిని మాజీ వైస్ ఎంపీపీ ఇమ్మడి రమాదేవి బాధితులకు అందించారు. కార్యక్రమంలో వీఓఏలు లలిత, గ్రామ సమాఖ్యలు ఇందిర, కమల తదితరులు పాల్గొన్నారు.

వృద్ధకుటుంబాలకు నిత్యావసరాలు..

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడిన నిరుపేద వృద్ధ కుటుంబాలకు కారేపల్లి జామే మసీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ గౌసుద్దీన్ నిత్యాసరాలు శనివారం అందించారు. కారేపల్లిలోని భారత్ నగర్ కాలనీ, పెద్దమ్మ బజార్, మంగమ్మ బజార్, గౌడ్ల బజార్, బీసీ కాలనీ, మదీన సెంటర్ బజార్‌లోని నిరుపేద వృద్ధ కుటుంబాలకు నిత్యవసర సరుకులతో పాటు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఖలీలుల్లాఖాన్, సుబ్బయ్య, జంగల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

- తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ నుంచి శనివారం 25 క్వింటాళ్ల బియ్యంను వితరణగా అందజేయగా.. ఎమ్మెల్యే రాగమయి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయానికి తరలించారు. కార్యక్రమంలో కోటిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటాచారి, కోటయ్య, రామారావు పాల్గొన్నారు.

క్రైస్తవ సమాజ సంక్షేమమే లక్ష్యం



తల్లాడ క్రిస్టియన్ కౌన్సిల్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఏనోష్‌కుమార్

తల్లాడ: రాష్ట్రంలో క్రైస్తవ సమాజ సంక్షేమమే లక్ష్యంగా క్రిస్టియన్ కమిటీ అసోషియేషన్ పని చేస్తుందని ఏబీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎనోష్‌కుమార్ అన్నారు. నారాయణపురంలోని ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో నిర్వహించిన సేవకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ దీపక్ జాన్‌ను నియమించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా తల్లాడ మండల పాస్టర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. తల్లాడ మండల అధ్యక్షుడిగా గద్వాల స్టీఫెన్, ఉపాధ్యక్షుడిగా ఎం.ఏసుదాస్, ప్రధాన కార్యదర్శిగా జాన్, కోశాధికారిగా సురేష్, సహాయ కార్యదర్శిగా ప్రభుదాస్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఏబీసీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎబినేజర్, మీడియా సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

గురుకులంలో హిందీ దినోత్సవం

కొణిజర్ల: మండలంలోని అమ్మపాలెంలో గల మహాత్మా జ్యోతీబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో శనివారం జాతీయ హిందీ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయులు పద్మజ, భాస్కర్‌లు హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థలకు ప్రిన్సిపల్ ఎండీ జహీద బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఓనం వేడుకలు

కారేపల్లి: కేరళ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపుకునే పండగ ఓనం పండుగని శనివారం కారేపల్లి మాంటిస్సోరి స్కూల్‌లో ఘనంగా జరుపుకున్నారు. కేరళ సంప్రదాయ దుస్తులను ధరించి నృత్యాలు చేస్తు అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం మినీ జోజో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చింతకాని: టాటా సంస్థ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండలంలోని నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇటీవల పలు పాఠశాలల్లో 'స్మార్ట్ ఇండియా నిర్మాణంలో యువత పాత్ర'అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్స్ విభాగంలో గుంటి గణేష్, దూబ నందిని, బైరు సాయి పూజ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందగా.. జూనియర్స్ విభాగంలో మంద నిరోష, కొదమసింహం శ్రీహర్ష, నున్నా రుషిత విజయం సాధించారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో టాటా సంస్థ ప్రతినిధులు తుమ్మారపు భార్గవ్, సోమిరెడ్డి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు ప్రశాంతి, రేణుక, గోపిచంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైరా: సోషల్ మిడియాలో ఆధారాలు లేకుండా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినిపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి ఇజ్జగాని సత్యం శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్లు నందినికీ, పోటీలో ఉన్న తన అభ్యర్థి వర్గీయులకు ఎటువంటి సంబంధం లేకపోయినప్పటికీ దొంగ ఓట్లు వేస్తున్నారని ఎడ్లవల్లి సంతోష్, అతని సభ్యులు ఆరోపిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంతోష్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు వెంకట రామిరెడ్డి, పల్లపు కొండలు, బండారు నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏచూరి కృషి



మధిర: నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు



వైరారూరల్: ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మధిర/వైరారూరల్/ఏన్కూరు: సామ్యవాదం, లౌకికతత్వం, ప్రజాస్వామ్యం విలువల పరిరక్షణకు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఎంతో కృషి చేశారని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలీ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం తెలిపారు. మధిర యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో, వైరాలోని గొల్లెనపాడులో, ఏన్కూరు మండలకేంద్రంలో నిర్వహించిన సంతాభ సభలో వారు పాల్గొని ఏచూరి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలల్లో వినోదరావు, లక్ష్మణరావు, షేక్ ఇబ్రహీం, చెన్నయ్య, కస్తూరిబాయి, నాగేశ్వరరావు, జీబీఎంఎస్ రాణి, సునీత, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, వెంకటనారాయణ, సాంబశివరావు, ప్రసాద్, రాజా, నాగేశ్వరరావు, బాలాజీ, రాములు, లెనిన్, తిరుమలరావు, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.